# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

JAI BHEEM TV GROUP OF ORGANISATIONS
01. Jai Bheem Telugu Daily News paper
02. Jai Bheem Enterprises
03. Jai Bheem Outsourcing Agency
04. Jai Bheem Payback to Society
05. SC Journalist Welfare Society
06. Jai Bheem Marraige Burao
07. Jai Bheem Business Development
08. Jai Bheem TV Puraskar Award
09. Jai Bheem Chitfund
10. Jai Bheem Dhalam Sena
11. South India Journalist Union

సంపుటి - 06 | సంచిక 196 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 12, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 196 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 12, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# శివన్న త్యాగం.. శిఖరాగ్రం

పుట్టుక సామాన్యమే జీవన విధానమే రాజీలేని పోరాటాలతో దూకుడుగా సాగుతుంది

చిన్న వయసులో మీడియా రంగంలో ప్రవేశం

అణగారిన వర్గాల పక్షాన ఆత్మీయ బంధువులా కొనసాగిస్తున్న పోరాటాలు

హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ దక్షిణ భారతదేశానికి నియమితులయ్యారు

జాతీయ మీడియా ఎడిటర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు

పేద ప్రజల గొంతుకగా వెలుగొందుతున్న మహోపకారి మన శివన్న

డాక్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసును తెలుగు రాష్ట్రాల్లో ఒక్కడై మోస్తున్న జై భీమ్ సంస్థ చైర్మన్

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఎనలేని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు

2025లో పోరాడుతున్న విజయ పోరాటాలు విశ్వయోధులను మెప్పిస్తున్నాయి

ఎస్సీ వర్గీకరణచివరి దశలో పద్మశ్రీ మందకృష్ణతో సముజ్జీవులుగా పోరాటాలు చేశారు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్
(జై భీమ్ డెస్క్)

కష్టాన్ని నమ్ముకున్నోళ్లను కాలం ఎప్పుడూ చిన్నచూపు చూడదని కాలం పరిపూర్ణమవుతున్న తగిన సమయాల్లో అన్నివిధాలుగా గౌరవించుకుంటుందని డాక్టర్ బరిగెల శివ విశ్లేషించారు.నేడు తన పుట్టినరోజు సందర్భంగా తన మనసులోని భావాలను వ్యక్తపరిచారు. తన జన్మదిన సందర్భంగా జై భీమ్ సంస్థ కార్యాలయం సాక్షిగా బుధవారం సాయంత్రం తన జీవనశైలిని కథాంశం రూపంలో వెల్లడించారు.సుఖానికి దూరంగా ఉంటూ కష్టాన్ని,శ్రమను,దుఃఖాన్ని బాధలను ఆర్థికపరమైన లోటుపాట్లను భరిస్తూ,వాటన్నిటిని తన గుండెలపై మోసుకుంటూ సమసమాజ నిర్మాణంలో తన కృషి ఎప్పుడు ఫలించేదిగా ఉండాలని తాపత్రయ పడుతున్న తీరు తన పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందనితెలియజేయడం కోసం ఎక్కడ వెనుకడుగు వేయడం లేదన్నారు. 2008లో చిన్న స్థాయి రిపోర్టర్గా మీడియా రంగంలో ప్రవేశించిన జై భీమ్ సంస్థల చైర్మన్ సామాన్య వర్గానికి చెందినప్పటికిని పత్రికా రంగంలో టీవీ రంగంలో అగ్రవర్ణాలతో సయోధ్య లేకుండా పోరాటాలు చేస్తూ సమాజాన్ని సరి సమానంగా ప్రభావితం చేస్తున్నానని తెలిపారు. ఒంటరివాడుగా స్థాపించుకున్న జై

- మిగతా 2లో..

## కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను

తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే

తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి

హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు

మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

2



## కేబినెట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం

త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు

వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు

ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత

50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్

ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ

కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

7



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# శివన్న 'త్యాగం' శిఖరాగ్రం

భీమ్ సంస్థ సుమారుగా 400 మందికి పైగా ఉద్యోగాలను కల్పించి జై భీమ్ సంస్థ కుటుంబంలో ఆదిత్యనిస్తూ సమాజంలో నిలదొక్కుకునే విధంగా తోడ్పాటు అందించగలిగానని అలాంటి సేవలు చేస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.అడుగడుగునా... అణువణువును.... పరీక్షించుకుంటూ.... పరిశీలించుకుంటూ.... పరిశోధించుకుంటూ..... తన జీవిత విధానాన్ని తన జీవనశైలితో పోల్చుకుంటూ ఒక్కొక్క అడుగు ఒక్కొక్క మెట్టుగా సిద్ధపరచుకుంటూ.... స్థిరపరచుకుంటూ.... ఎదుగుతుండడం ఎంతో ఆదర్శాన్ని కలిగిస్తుందన్నారు.భాగ్యనగరంలో బతకడమే గగనమవుతున్న ప్రస్తుత రోజులలో పేద ప్రజల గొంతుకగా వెలుగొందడానికి భాగ్యనగరం నడిబొడ్డున సొంత పత్రిక టీవీ రంగాన్ని స్థాపించుకొని జై భీమ్ కార్యాలయం సంస్థ యజమానిగా మహోపకారమైన సేవలను అందిస్తున్నానని తెలిపారు.

అణగారిన వర్గాల ఆత్మ బంధువులుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడం కోసం తన వ్యక్తిగతమైన అభిరుచులను ఆస్తుల సంపాదనను చివరకు కుటుంబ పరిరక్షణను సైతం అంతంత మాత్రమే చూసుకుంటూ ప్రజారక్షణలో భాగంగా ప్రతిభావంతమైన సేవలు అందించడానికి లీనమైపోతున్న తీరు వెలకట్టలేనిదిగా భావిస్తానన్నారు.జాతీయ మీడియా ఎడిటర్ సంఘానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఏమాత్రం గర్వాన్ని ప్రదర్శించకుండా తనకు తాను ఎంతగానో తగ్గించుకొని సామాన్య ప్రజలకు ఏ విధంగా సహాయ పడగలనో తన సంస్థ రూపంలో కనపరుస్తున్నారన్నారు.జై భీమ్ పత్రికా టీవీ రంగాన్ని నడిపిస్తున్న జాతీయ స్థాయి అంబేద్కర్ ఆశయ సాధన వారసుడిగా కేవలం ఒకే ఒక దళిత పులిబిడ్డ జై భీమ్ అనే నినాదంతో ముందుకు సాగుతున్న ప్రతి తరుణంలో ఎన్నో నిందలు ఎన్నో అవమానాలు ఎన్నో రకాల మానసిక శారీరక ఆర్థికపరమైన దాడులు.కొన్ని సందర్భాల్లోనైతే వ్యక్తిగత దాడులు సైతం లెక్కచేయకుండా తను ఎంచుకున్న మార్గానికి తన నిర్మించుకున్న జై భీమ్ సంస్థకు 100 శాతం న్యాయం చేయడం కోసం ప్రజల తరఫున కష్టపడి పోరాటం ఒకటే ఆనవాయితీగా పెట్టుకొని ముందుకు సాగగలనన్నారు.తెలుగు రాష్ట్రాలలో అగ్రవర్ణాల మీడియా సంస్థలకు ఎనలేని గౌరవ మర్యాదలు ఎందుకు కలుగుతున్నాయో తన విశ్లేషణతో వివరించారు.ప్రధాన పత్రిక టీవీ రంగాల్లో కొనసాగుతున్న యజమానులు ఏదో ఒక రాజకీయ పార్టీలలో కీలకమైన వ్యక్తుల బంధుత్వంతో ఆయా రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ మీడియా రంగంలో అభివృద్ధిని సాధించడమే కాకుండా ఆర్థికంగా ఎదుగుతున్న తీరును కండ్లకద్దినట్టుగా చూడగలందానికి పూర్తి భిన్నంగా జై భీమ్ పత్రిక జై భీమ్ టీవీ స్థాపించుకొని సుమారుగా పది సంవత్సరాలుగా ఏ ప్రభుత్వానికి తలవంచకుండా ప్రభుత్వాలు చేస్తున్న మంచిని అభినందిస్తూ ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేకతను అంతే స్థాయిలో విమర్శిస్తూ ప్రత్యేక గుర్తింపును సాధిస్తున్నందుకు గర్వపడగలనన్నారు.ప్రతిపక్ష హోదాలో కొనసాగే తీరును కేవలం రాజకీయ పార్టీలో మాత్రమే పసిగట్టగలమంటూ జై భీమ్ సంస్థ పది సంవత్సరాలుగా ప్రతిపక్షంలోని హోదా పోరాటాలని కొనసాగిస్తుంది తప్ప ప్రభుత్వాలతో వ్యక్తిగతంగా ఎక్కడ లబ్ధి పొందిందిన దాఖలాలు కనిపించవన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీపై వారణాసిలో పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఎన్నో విమర్శలు ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నప్పటికిని తన మనసులోని ఏకైక లక్ష్యమైన భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం తన సంస్థ కథనాలతో భారతదేశ ప్రజలను తన వంతుగా ప్రభావితం చేయడం కోసం పోటీలో నిలబడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులనే కాకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నోట నుండి భారత రాజ్యాంగ రక్షణ కోసం పోరాటం చేయగలమని స్ఫూర్తిని తీసుకురాగలిగినానని ఎంతో గర్వపడ్డానన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల సమయంలో సుమారుగా 20 సార్లు పత్రిక సమావేశం నిర్వహించి భారత రాజ్యాంగం విశిష్టతను భారత రాజ్యాంగం ఫలాలను భారత రాజ్యాంగం విలువలను భారత రాజ్యాంగం ఆశయాలను భారత రాజ్యాంగానికి కల్పించాల్సిన పరిరక్షణను తెలుగు ప్రజల ముందుకు తీసుకురావడంలో జై భీమ్ సంస్థ కీలక పాత్ర వహించిందని పత్రికా రంగంలో క్రియాశీలక వ్యాసాలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి భారత రాజ్యాంగాన్ని రక్షించాలనే దృఢ సంకల్పంతో మాట్లాడిన ప్రతి మాటకు జై భీమ్ పత్రిక తోడ్పాటునందించగలిగిందని గర్వంగా చెప్పగలమన్నారు.చిన్న స్థాయిలో ఎలాంటి ఆశయాలు లేకుండా కేవలం పత్రిక టీవీ రంగంలో నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో మాత్రమే కొనసాగిన తన జీవిత ప్రయాణం నేడు రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి రాజకీయాలను సైతం సునాయాసంగా ప్రభావితం చేయగల లిఖితపూర్వకమైన వ్యాసాలను రాయగలిగే స్థాయికి చేరుకోవడం తన కష్టానికి దక్కుతున్న ఫలితంగా అభివర్ణించారు.నేటి వరకు తన జీవితంలో సంపాదించిన ఆస్తులు ఏమీ లేనప్పటికిని అంతస్థులేమీ లేనప్పటికిని పత్రికా రంగం ద్వారా టీవీ రంగం ద్వారా సంపాదించుకుంటున్న అపారమైన పేరు ప్రఖ్యాతలు ఏదో ఒక రోజు తన జీవితంపై ప్రభావితం చూపిస్తూ తన ఎదుగుదలలో కీలకపాత్రను క్రియాశీలక పాత్రను పోషిస్తూ సహాయాన్ని అందించగలరని బలమైన,దృఢమైన, విశ్వాసాన్ని ప్రకటించారు.ప్రభుత్వ పక్షాలకు ప్రతిపక్షాలకు సమాన ప్రాధాన్యతను ఇవ్వడంలో జై భీమ్ సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.తెలుగు రాష్ట్రాలలో అవినీతి అక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రశ్నిస్తున్న పత్రికా టీవీ సంస్థ జై భీమ్ అని గర్వపడ్డారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించడానికి పడినటువంటి ప్రయాసలు,కష్టాలు,శ్రమలు, వేదనలు,అడ్డంకులు,వృధా కాకూడదని బలమైన లక్ష్యంతో జై భీమ్ నినాదానికి ఎక్కడ తలవంపులు తీసుకురాకూడదని అహో రాత్రులు కష్టపడుతున్న తీరు ముమ్మాటికి ఆదర్శమేనన్నారు.కామారెడ్డి అసెంబ్లీ స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వతంత్ర అభ్యర్థులను ఐక్యపరచి స్వయంగా ముఖ్యమంత్రుల ఓటమికి కారణమయ్యానని గుర్తుకు చేశారు.కామారెడ్డిలో స్వల్ప ఓట్లతో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఓటమి చవిచూసారంటే దానికి ప్రధానమైనది స్వతంత్ర అభ్యర్థులు అంతా ఏకమై సాధించిన ఓట్లే కారణమన్నారు.రాజకీయంలో గెలుపోటములు సర్వసాధారణమని, సహజమని భావిస్తున్నప్పటికిని విచ్చలవిడి పైస ప్రభావంతో నేటి రాజకీయాల రూపురేఖలే మారిపోయాయన్నారు.అత్యంత ధన సంపాదన కలిగివుంటే తప్ప సామాన్యులు,సామాజిక వాదులు,ప్రజాస్వామ్యవాదులురాజ్యాంగ రక్షణ వాదులు,, రాజకీయాల్లో రాణించడం కత్తి మీద స్వాముల లాంటిదన్నారు.పల్లెటూరు ప్రకృతి అందాల మధ్య భుజంపై పుస్తకాల సంచి వేసుకొని నడుచుకుంటూ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యను కొనసాగించిన తన చిన్ననాటి జ్ఞాపకాలను ఒక్కసారిగా జ్ఞాపకం చేసుకొని బాగోద్వేగానికి లోనయ్యారు.బిఏ,ఎల్ఎల్ బి, జర్నలిజం లాంటి కోర్సులను పూర్తి చేయడమే కాకుండా తను కొనసాగిస్తున్న నిరంతర పోరాటాల సేవల పట్ల అత్యంత గౌరవమైన గౌరవ డాక్టరేట్ పొందుకొని15 సంవత్సరాల తన మీడియా ప్రస్తానానికి ప్రతిష్టాత్మకమైన విలువలను తెచ్చి తెచ్చి పెడుతున్నందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు.ఒక సాధారణమైన వ్యక్తిత్వం కలిగిన సంస్థ యజమాని ఇలా కూడా జీవించగలడా అనే నమ్మకాన్ని ప్రజల్లో బలపరుస్తుండడం అగ్రవర్ణాల సంస్థల యజమానులు విత్తరపోతున్నారన్నారు.నా జాతిలో సంపన్నులకు కొదవ లేనప్పటికి నా జాతిలో మేధావి వర్గానికి తిరుగు లేనప్పటికిని నా జాతిలో అధికార వర్గానికి ఎదురు లేనప్పటికి నా జాతి వర్గీయునిగా పాత్రికేయ రంగంలో ఉన్నతమైన భావాలతో అత్యున్నత స్థాయికి ఎదుగుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే క్రమంలో తన వంతు బాధ్యత తన వంతు కృషి తన వంతు పట్టుదల తన వంతు పోరాటాలను నిరంతరంగా కొనసాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని సామాజిక భావాలను ప్రభావితం చేసే విధంగా ఎక్కడ తగ్గకుండా ఎవరికి భయపడకుండా లొంగుబాటుతనాన్ని అణిచివేసి నేను పునికిపుచ్చుకున్న పోరాట ఉద్యమాలే నా జీవిత ఎదుగుదలకు నిజమైన సాక్ష్యాధారాలుగా నిలుపుకుంటూ మనస్సాక్షిని మించిన గొప్ప వరం ఈ లోకంలో లేదని నిరూపించడం కోసం నిరంతరం కృషి చేస్తానని మనస్ఫూర్తిగా హామీ ఇచ్చారు.శివన్న పోరాటాలకు అన్ని రకాల అర్హతలతో కూడిన పదవులు గౌరవాలు, వరిస్తున్నాయని గర్వంగా చెప్పడంలో క్రియాశీలకమైన పోరాటం తన మదిలో ఎప్పుడూ మెదులుతూనే ఉంటాయని అందులో ప్రధానంగా డాక్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఎంత సంచలనం సృష్టించబడిందో అలాంటి అద్భుతమైన కేసును తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఒక్కడినై మోస్తున్న పత్రిక సంస్థ యజమానిగా నిరంతరం గర్వపడుతూనే ఉంటానన్నారు.ఆశయాలను సాధించాలంటే అలుపెరుగని పోరాటం ఒకటే సరిపోదని లక్ష్యసాధనలోని ప్రణాళికలను నిరంతరంగా విభిన్న రీతులుగా విభిన్న కోణాలలో సిద్ధపరచుకుంటూ ప్రభుత్వాల పరిధిలో న్యాయస్థానాల పరిధిలో చట్టాల పరిధిలో ప్రజా సమస్యల పట్ల ఆదర్శవంతమైన పోరాటాలను కొనసాగించుతుండడం వల్ల దక్కే గౌరవం వేలకోట్ల ఆస్తుల కన్నా ఎంతో గొప్పదని తెలిపారు.తను ఎదుర్కొంటున్న సమస్యలు తన శక్తికి మించి తన సామర్థ్యానికి మించి ఉంటున్నప్పటికిని భరించగలిగిన వాడే బరితెగించిన నిజాయితీగల ఉద్యమాలను కొనసాగించగలరని అలాంటి పోరాటాలను కొనసాగించడానికి తన జీవితంలో ఎప్పుడు ఎక్కడ ఎలాంటి పరిస్థితుల్లో కూడా వెనకాడబోనని తన మనస్సాక్షికి తనే ధైర్యాన్ని నింపుకున్నారు.అందరూ మన అనే వాళ్ళే తప్ప కష్టంలో సహకారం అందించే వాళ్ళు ఏ ఒక్కరు కూడా ఉండరని తన జీవిత సత్యంలో తెలుసుకున్న ఏకైక గొప్ప అనుభవంగా పేర్కొన్నారు.అవకాశవాదం పెరిగిపోతున్న నేటి సమాజంలో ఆలోచన పరమైన భావాలను కొనసాగించడం ఎంతటి ప్రమాదాలను తెచ్చిపడుతుందో వాటన్నిటిని మోయడానికి సంసిద్ధంగా ఉండటం తనలోని నిజాయితీగల పోరాటాన్ని బలపరచుకోవడం లాంటిదన్నారు.పోరాటాల పట్టింపులలో 'తన సొంత కుటుంబీకులను కూడా నిర్లక్ష్యం చేయడానికి వెనుకాడలేని సమయపాలన గడపుతున్న తన పట్ల ప్రజాస్వామ్యవాదులు తన ఆలోచనలకు అనుకూలమైన ఉన్నత భావాలు కలిగిన ఉన్నతాధికారులు, ప్రజలు, నిజాయితీగల రాజకీయ నాయకులు, తన ప్రశ్నకు తన పోరాటాలకు సహకారంగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.జై భీమ్ సంస్థలోని రూపకల్పన భాగంగా జై భీమ్ మహనీయుల చిత్రపటంలోని భావజాలాలను సమాజానికి తెలియపరచడం కోసం మాత్రమే తన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకోవడానికి ఇష్టపడుతూ పేదలకు,వృద్ధాశ్రమాలకు, అనాధ ఆశ్రమాలకు,అన్నదాన కార్యక్రమాలు చేస్తూ సహాయాన్ని అందిస్తానని స్పష్టం చేశారు.

# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

**న్యూఢిల్లీ,జూన్11(జై భీమ్ న్యూస్):**

తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎవరెస్ట్ శిఖరాన్ని సైతం తలధన్నే నీ ఔన్నత్యం

**పసిఫిక్ సముద్రాన్ని మిన్చినా నీ గొప్పదనం**
**ఖండాల ఉనికిని దిక్కరించె నీ మొండితనం**
**బలి చక్రవృత్తిని తలపించే నీ ధనగుణం**
**నీతో పాటు నిండు నూరేళ్లు ఉండాలనీ ఈ పుట్టిన రోజు సందర్బంగా**
**కోరుకుంటూ మీ బర్ల సతీష్**



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

మనుషులలో నాకు తెలిసి రెండు జాతులు మొదటి జాతి తమ జీవితాన్ని ఎలా తీర్చుదిద్దుకోవాలనే ఆలోచన, తన తల్లి తండ్రుల ఆనందం కోసం,భార్య పిల్లల సంతోషం కోసం పరితపిస్తు సంపద అనే ఊబిలో బతికేస్తు సమాజం ముందు తమని తాము ఒక గొప్ప వల్లూగ చిత్రీకరించు కుంటూ కుటుంబాన్ని సంతృప్తి పరుస్తు బతుకుతారు..సమాజంలో జరిగే అన్యాయాలు,అక్రమాలు తమాకి సంబంధం లేనట్టుగా బ్రతికేస్తుంటారు.తమా జీవిత చక్రంలో సమాజం లేదు అని భావిస్తాడు..తమా వరకు కష్టం రాగానే సమాజం మాకేం చేసిందని దుమ్మెత్తి పోస్తారు..దేశం లో వందకి తోంబై తొమ్మిది శాతం వీళ్ళే.

**రెండవ జాతి..**

పోరాడే జాతి..వీరు సమాజంతో పాటు సమాజంలో,సమాజం కోసం బతికేవాళ్ళు.వీరిని సమాజం మరిచిన చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది.ఆత్మ స్థైర్యం, గుండె ధైర్యం,వీరి ఆయుధాలు అన్యాయం,అక్రమం వీరి శత్రువులు..వీరు సమాజంలో మంచి మార్పు కోసం నిరంతరాం పోరాడే సామాజిక సైనికులు,లక్ష్య సాధనలో అలుపెరుగని యోధులు,చెడుని చెండాడే ధీరులు,దేశ భవిష్యత్తుని మార్చే పౌరులు.. మీరు ఈ దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం, సమానత్వం కోసం,సామాజిక న్యాయం కోసం అలుపెరుగక చేస్తున్న పోరాటం చిరస్మరణీయం. ఒక మారుమూల గ్రామం లోని ధలిత కుటుంబంలో పుట్టి ,ఎన్నో అవమానాలను ఎదుర్కొని నీలాంటి అవమానాలను ఎవరు ఎదుర్కోకూడదు అనే ఒక గొప్ప సంకల్పంతో ప్రజల హక్కులను వారికి తెలియజేసే ఒక గొప్ప లక్ష్యంతో సొంతంగా ఒక టీవీ ఛానల్ పెట్టి ప్రజలలోకి బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచనలని తీస్కెళ్ళాలనే నీ పట్టుదల అభినందనీయం..మీరు ఈ రెండవ జాతిలో ఉండటం ధళిత జాతి చేస్కున్న అద్రుష్టంగా భావిస్తు మీరు ఇలాంటి పుట్టినరోజులు మారెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను బావగారూ.. మీ బర్ల సతీష్ టీచర్ ఫోన్ నంబర్ 9014044047.

# రాజగోపాల్ రెడ్డి అభిమానుల ఆందోళన

**మంత్రి పదవి రాకపోవడంపై నిరసనలు**
**పదవులకన్నా ప్రజలే ముఖ్యమన్న రాజగోపాల్**

**నల్గొండ,జూన్11(జై భీమ్ న్యూస్):**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో ఆయన అభిమానులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. కావాలనే పదవి రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో చండూరులో ఇద్దరు యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే.. తాము వాటర్ ట్యాంక్‌పై నుంచి దూకేస్తామంటూ వారు బెదిరించారు. దీంతో స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని.. వారిని కిందకు దింపేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు తనకు మంత్రి పదవి రాకపోవడంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. కొత్తగా మంత్రి పదవులు పొందిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఆయన ఏమన్నారంటే.. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. ఈ రోజు నేను మంత్రిగా లేక పోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పని చేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నానన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను ఇటీ-వల పునర్వ్యవస్థీకరించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కొత్త వారికి ఆ కేబినెట్‌లో చోటు కల్పించారు. అయితే ఈ కేబినెట్‌లో తమకు చోటు దక్కుతోందంటూ పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు ఆశించారు. కానీ వారికి చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో వారంతా తీవ్ర నిరాశ చెందారు. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు- మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు.. సదరు ఆశావాహుల ఇళ్లకు వెళ్లి బుజ్జగించిన సంగతి తెలిసిందే. ఇక ఈ జాబితాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఉన్నారు. ఆయన కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆయన్ని సైతం పార్టీ పెద్దలు బుజ్జగించినట్లు- సమాచారం. అదీకాక రేవంత్ రెడ్డి కేబినెట్‌లో పలువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాల సమీకరణాల దృష్ట్యా వివిధ వర్గాల వారికి ఈ కేబినెట్‌లో చోటు- కల్పించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అందులోభాగంగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురికి కేబినెట్‌లో చోటు- కల్పించింది. ఇంకోవైపు రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మరో మూడు మంత్రి పదవులను భర్తీ చేయాల్సి ఉంది. వాటిని భవిష్యత్తులో భర్తీ చేసే అవకాశముందని పార్టీ వర్గాల్లో ఒక చర్చ అయితే నడుస్తోంది.

# సర్కార్ బడుల్లోనూ కెజీ చదువులు

**హైదరాబాద్,జూన్11(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజి చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# సంపాదకీయం

## బడిగంటలు మోగే వేళ.. సమస్యల గుదిబండ !

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ధ..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పడ్డాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్ధితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయో ద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు. విద్యారంగానికి పూర్వ వైభవం కూడా వస్తుంది.

## మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్‌ను అందజేసిన సీపీ

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో హాస్పటల్ లో చికిత్స పొందుతూ ఈ ఏడాది జనవరి 28వ తేదీన మరణించిన కానిస్టేబుల్ వెంకటరమణ కుటుంబానికి పోలీస్ భద్రత విభాగం మంజూరు చేసిన 7లక్షల 72వేల 637రూపాయల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన కానిస్టేబుల్ భార్య వాణి అందజేశారు. ప్రస్తుతం మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత

**ఆందోళనలో తల్లిదండ్రులు**

**నిజామాబాద్,జూన్11(జై భీమ్ న్యూస్):**




జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి.ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజుల వసూల్లు, పుస్తకాల కొనుగోళ్లు పూర్తయ్యాయి. డ్రెస్సులు, షూస్ వంటి కొనుగోళ్లు కూడా ముందే కానిచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపే తల్లిదండ్రులు ఇప్పటికే పిల్లలకు బడ్జెట్ కేటాయించుకోవాల్సి వచ్చింది. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకోవడం కూడా పూర్తయ్యింది. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లానుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉ న్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్లు ఉపాధి పనులకు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీ ఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

# స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూపు

**బిఆర్ఎస్ సత్తా చాటుతుందన్న ధీమా**

**కరీంనగర్,జూన్11(జై భీమ్ న్యూస్):**

స్థానిక ఎన్నికల కోసం బిఆర్ఎస్ క్యాడర్ ఎదురు చూస్తోంది. ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తున్నారు. ఇప్పటికైతే పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నా, స్థానిక ఎన్నికల్లో మా÷-రం ప్రభావం చూపుతామని స్థానిక నేతలు ధీమాగా ఉన్నారు. ఉత్తర తెలంగాణ ఎప్పుడూ బిఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేది. మెదక్ ఇక చెప్పాల్సిన పనిలేదు. అయితే బిఆర్ఎస్ స్వయంకృతం కారణంగా ఆ పార్టీ ఎక్కడా ఉనికి లేకుండా పోతోంది. గత పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తరవాత ఇప్పుడుమరింత ప్రాభవాన్ని కోల్పోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టక పోవడంతో పార్టీ కేడర్‌లో నిస్తేజం ఆవరించింది. ప్రజాందోళనల మాట ఎలా ఉన్నా కనీస కార్యక్రమాలు కూడా సాగడం లేదు. మరో మూడున్నరేళ్ల వరకు దానికి భవిష్యత్ లేనట్లుగానే భావించాలి. కరీంనగర్ మేయర్, జగిత్యాల ఎమ్మెల్యే ఇలా ఒక్కొక్కరుగా బిఆర్ఎస్‌ను వీడారు. నిజానికి కరీంనగర్ బీఆర్ఎస్‌కి కంచుకోట. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికలో సత్తా చాటింది. అంతే కాకుండా కరీంనగర్‌ని, బీఆర్ఎస్‌ను విడదీయలేని పరిస్థితి. ఇక్కడ నెగ్గితే తెలంగాణ అంతా పాజిటివ్ ఫలితాలు వస్తాయనే సెంటిమెట్ ఉండేది. 2019 ఎన్నికల నుంచి బీఆర్ఎస్ కంచుకోటకి బీటలు వారుతున్నాయి. పార్లమెంటు ఎన్నికలలొ కనీసం పోటీ కూడా ఇవ్వకుండా మూడవ స్థానానికే పరిమితం కావడం గమనార్హం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గులాబీ పార్టీ అనుకూల ఫలితాలు సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయంలొ జరిగిన ఉప ఎన్నికలలో గులాబిజెండా రెపరెపలాడింది. తెలంగాణ ఆవిర్భావం తరువాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో క్లీన్‌స్వీప్ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో తొంభై ఐదు శాతానికి పైగా ఫలితాలు సాధించింది. ఈజిల్లాలొ బీఆర్ఎస్‌కు ఇక తిరుగులేదన్న సమయంలో 2019 ఎన్నికలలో బిఅర్ఎస్ కి మొదటిషాక్ తగిలింది. తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికలలో అనుకూలమైనా ఫలితాలు సాధించలేక పోయింది. కనీసం ఎంపి ఎన్నికలలొ గట్టి పోటి ఇస్తామని నేతలు భావించారు, ఈ ఎన్నికలతొ పార్టీ బలోపేతం అవుతుందని అంచనాలు వేసుకున్నారు. పోటి మాట ఏమో గాని మూడవస్థానానికే పరిమితమై బిఅర్ఎస్ శ్రేణులను తీవ్ర నిరాశకి గురి చేసింది. రాష్ట్రంలో ఒకటో రెండో సీట్లు బిఅర్ఎస్ గెలిస్తే అది కరీంనగర్‌లోనే గెలుస్తుందని నేతలు భావించారు. కానీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయి?ఇక్కడ పార్టీ గట్టిగా ఉన్న కనీసం రెండవ స్థానంలో కూడా నిలబడలేదు. కరీంనగర్ పార్లమెంటు ఫరిధిలో ఏడు అసెంబ్లీలలో ఎక్కడ కూడా పోటీ ఇవ్వలేక పోయింది?. బిఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్లలో కూడా అదే పరిస్థితి కనిపించింది. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ అసెంబ్లీలొ కనీస ఓట్లు కూడా సాధించలేక పోయింది. మూడవస్థానానికే పరిమితం అయ్యింది. బిఅర్ఎస్ ఎమ్మెల్యే ఉన్న హుజురాబాద్ లోకూడా మూడవస్థానానికే పరిమితం అయ్యింది. ఒకప్పుడు క్యాడర్,లీడర్ లతో బలంగా ఉన్న బిఅర్ఎస్ ఇప్పుడు మూడవస్థానానికే పరిమితం కావడంతో క్యాడర్ అంతా అయోమయానికి గురి అవుతుంది. అయితే ఇది తాత్కలిక అపజయమేనని,స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా ఏమిటో చూపిస్తామని బిఅర్ఎస్ నేతలు అంటున్నారు. ఇప్పటి నుంచే స్థానిక ఎన్నికల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. దేశంలో 75 ఏళ్లలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళ్లు పోరాడిన తెలంగాణ నేల.. బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2023 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు.

# ప్రాధాన్యం తగ్గుతున్న గ్రంధాలయములు

**అందుబాటులో కానరాని పుస్తకాలు**
**ఇంటర్నెట్ సౌకర్యం పెంచాల్సిందే**

**విజయవాడ,జూన్11(జై భీమ్ న్యూస్):**

రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా అంతా సెల్‌ఫోన్‌పైనే ఆధారపడుతున్నారు. గూగుల్ ఓపెన్ చేసి చూస్తున్నారు. దీంతో గ్రంథాలయాలను పట్టించుకునే వారు కరువయ్యారు. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. గ్రంథాల పఠనంతోనే మేధస్సు పెరుగుతందని అంటున్నారు. విదేశాల్లో గ్రంథాలయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నిరకాలుగా వాటిని తీర్చి దిద్దుతారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న,చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు.అంతెందుకు స్కూళ్ల లో కూడా గ్రంధాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆయా శాస్త్రాల అధ్యయనంపై నేటి యువత మొగ్గుచూపటం లేదు.తద్వారా సమాజంతో బంధానికి దూరమవుతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమి స్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత'గా పేరు పొందారు. గ్రంథాలయోద్యమం ఎపిలో బాగానే జరిగింది. అనేక ఉద్యమాలకు ఇక్కడ పునాది పడింది.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు




**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆకస్మికంగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు ఇల్లంద, దమ్మన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి పరిధిలో పర్యటించినారు. వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని, అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలన్నారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని అన్నారు. సీజనల్ కనుకూలంగా వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధుల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు స్థానిక డాక్టర్లు, పల్లె దవఖానా డాక్టర్లు, సీసీ నాగరాజు, వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# ఐదేళ్లలోపు ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలి




**అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు చదువుతో పాటు పోషణ**

**హనుమకొండ జిల్లా ములుకనూరు లో అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఐదేళ్లలోపు ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూర్ లోని ఐదో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారుల తల్లులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చిన్నారులు పాటలు, నేర్చుకున్న పాఠ్యాంశాలను చెప్పారు. అంగన్వాడీ టీచర్ శోభారాణి అంగన్వాడీ పాఠశాలలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల నమోదు శాతాన్ని పెంచేందుకు అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 0-5 సంవత్సరాల చిన్నారులు అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చదివే చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు చదువుతో పాటు సరైన పోషణ ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. పాఠ్య పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్నారులు ఇష్టపడే పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్లకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నారుల అసలైన బరువును అంగన్వాడీ టీచర్లు తెలియజేయాలన్నారు. అసలైన బరువు తెలిస్తే వాళ్లకు పౌష్టికాహారం ఎంత అందించవచ్చు అనేది తెలుస్తుందన్నారు. పిల్లల బరువు, ఎత్తు గురించి అంగన్వాడి టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. సమావేశం అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. అంగన్వాడి కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీళ్లు పోశారు. ఇదే ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్స్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కనక లక్ష్మి అనే మహిళతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి మెటీరియల్ను ఎక్కడినుండి తీసుకువస్తున్నారు, ఎంత ఖర్చయిందని, మహిళా సంఘంలో ఉన్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘంలో తీసుకున్న డబ్బులతో ఇంటి నిర్మాణ సామగ్రిని తెచ్చుకున్నట్లు లబ్ధిదారు కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా చేసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణానికి దశలవారీగా బిల్లులు వస్తాయి కాబట్టి త్వరగా నిర్మించుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో మండలంలో ప్రైస్ కమిటీ ఉండాలని, మేస్త్రీలతో సమావేశం నిర్వహించాలని ఎంపీడీవోకు సూచించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు సిద్ధార్థ నాయక్, రవీందర్, తహసీల్దార్



రాజేష్, ఎంపీడీఓ వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాలలకు సమూచిత స్థానం కల్పించిన సీఎంకి కృతజ్ఞతలు

**గడ్డం వివేక్ కి మంత్రి పదవికి ఇవ్వడం హర్షనీయం**

**అంకేశ్వరపు రామచంద్రరావు మాల మహానాడు గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు**



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు నేనున్నానంటూ ముందుకు వస్తున్న నాయకుడు గడ్డం వివేక్ వెంకటస్వామి లాంటి నాయకునికి, మాల జాతి ముద్దుబిడ్డ, ఎన్నో సేవ కార్యక్రమాలు చేపట్టిన నాయకునిగా గడ్డం వివేక్ వెంకట స్వామికి మంత్రి పదవి ఇవ్వడం పై గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షులు అంకేశ్వరపు రామచందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలకు సమూచిత స్థానం కల్పిస్తూ గడ్డం వివేక్ కి మంత్రి పదవి, అద్దంకి దయాకర్ కి ఎమ్మెల్సీ ఇవ్వడం పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్గే అధ్యక్షులు రాహుల్ గాంధీలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫలించిన అల్లం సర్ సైన్యం కృషి

**హన్మకొండ జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ**

**కలెక్టర్ ఆదేశాలతో సర్క్యులర్ జారీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి**

**యూనియన్ జిల్లా కమిటీని అభినందించిన జర్నలిస్టులు**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హన్మకొండ జిల్లాలో వివిధ ప్రచార, ప్రసార మాధ్యమాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి బుధవారం సర్క్యులర్ జారీ చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ స్పందించి సర్క్యులర్ జారీ చేయాలని డీఈఓకు ఆదేశాలు జారీ చేసారు. కలెక్టర్ ఆదేశాలకు స్పందించిన డీఈఓ సర్క్యులర్ జారీ చేశారు. హన్మకొండ జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించిన కలెక్టర్ ప్రావీణ్య, డీఈఓ వాసంతికి టియుడబ్ల్యూజే (హెచ్ -143) హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం ప్రశాంత్, తాళ్ళపల్లి వేణుగోపాల్, యూనియన్ నాయకులు పొగాకుల అశోక్, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు గోకారపు శ్యాం కుమార్, బొడిగే శ్రీనివాస్, యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, రాజేందర్, రాజన్న, సతీష్, ఆదర్శ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# తప్పిపోయిన వృద్ధుని వారి కుటుంబానికి అప్పగించిన మడికొండ పోలీసులు

**హర్షం వ్యక్తం చేసిన వృద్ధుని కుటుంబ సభ్యులు**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వాల్మీకి నగర్ వద్ద ఒక 70 సంవత్సరాల వయసు గల వృద్ధుడు మంగళవారం నుండి అక్కడే ఉండడం గమనించి స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించడంతో వెంటనే పోలీస్ వారు వచ్చి ఆ వృద్ధుడిని తీసుకొని పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి స్టానిక ఇన్స్పెక్టర్ కిషన్ కి చెప్పగా అతని పేరు వివరాలు తెలుసుకొనగా అతని పేరు ఎండీ. హైదర్ సాబ్ ధర్మపురం, ధర్మసాగర్ అని తెలిపి తన కుమారుడు ధర్మపురంలో ఉంటడని చెప్పడంతో అతని వివరాలు కనుగొని అతని కుమారుడు రహిమోద్దీన్ కు సమాచారం అందించగా అతడు మడికొండ పోలీస్ స్టేషన్ వద్దకు రావడం జరిగింది. మంగళవారం తన తండ్రి జగిత్యాలలో ఉన్న తన చెల్లి వద్దకు వెళ్తున్న అని చెప్పి ఇంట్లో నుండి వెళ్లి ఇక్కడకీ వచ్చి తప్పి పోయాడని అతని గురించి నేను, మా చెల్లి ఇద్దరం వెతుకుతున్నామని చెప్పి తప్పిపోయిన మా తండ్రిని మాకు అప్పగించినందుకు మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ కిషన్ తో పాటు అతని సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది.



# రైతులు భూసారాన్ని పెంచాలంటే పంటల మార్పిడి జరగాలి

ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న







**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వికసిత్ కృషి సంకల్ప అభియాన్ బుధవారం సంగం మండలంలోని తీగరాజు పల్లి, బీఎన్ తండా, కాపుల కనపర్తి, ఆశాలపల్లిలో జరిగిందని వికాసిత్ కృషీ సంకల్ప అభియాన్ జిల్లా నోడల్ అధికారి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న తెలిపారు. కాపుల కనపర్తి రైతువేదికలో జరిగినటువంటి కార్యక్రమంలో మెట్ట పంటల పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ రైతులు భూసారాన్ని పెంచాలంటే పంటల మార్పిడి చేసుకోవాలని అదేవిధంగా రెండు నుంచి మూడు సంవత్సరాలకు ఒకసారి నేల పరీక్షను చేసుకొని, ఫలితాల ఆధారంగా ఎరువులను సమతుల్యంగా వాడాలని సూచించారు. యూరియా అధికంగా వాడడం వలన పంట ఏపుగా పెరిగి చీడ పీడలు ఆశించడానికి అవకాశం ఉందని, దిగుబడి తగ్గుతుందని తెలియజేశారు. డాక్టర్ రాజు వికాసిత్ కృషీ సంకల్ప అభియాన్ ప్రధాన లక్ష్యాలు వివరించారు. చీడ పీడల నివారణకు పంటలపైన జీవామృతం, ఘన్మృతం పీచకరి చేసుకోవాలి సూచించారు. పచ్చిరొట్ట ఎరువుల కొరకు పిల్లి పెసర, జనుము, జీలుగను సాగు చేసీ నేలలో కలియ దున్నడం మూలంగా భూసారం పెరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి, రైతులు పాల్గొన్నారు.

# భీమా సంఘటన మహా కూటమి మొదటి వార్షికోత్సవ సమావేశం



**బెంగళూరు జై భీమ్ న్యూస్**

బెంగళూరులో భీమా సంఘటన మహా కూటమి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ బీమా జయంతిని జరుపుకుంది. బీమా సంఘటన మహా కూటమి మొదటి వార్షికోత్సవ వేడుకను బెంగళూరులోని టౌన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కర్ణాటక రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్, దళిత నాయకులు ముని అంజనప్ప, రచయిత, సీనియర్ కార్యకర్త జనగేరె వెంకటరామయ్య, మరియప్ప, కన్నల్లి కృష్ణప్ప, ఎ.జె. ఖాన్, డాక్టర్ అశ్వత్. రమేష్, చిక్కనారాయణప్ప, మునిమారప్ప, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 200 మీటర్ల విగ్రహ స్థాపన కోసం బీదర్ నుండి బెంగళూరుకు పాదయాత్ర చేసిన వైట్‌ఫీల్డ్ మురుగేష్, గ్రీనరీ జై బీమ్ శ్రీనివాస్‌లను సత్కరించి సత్కరించారు. కన్నలి కృష్ణప్ప, మరియప్ప, చిక్కనారాయణప్ప మాట్లాడారు. ఇప్పటివరకు, మురికివాడ నిర్మూలన బోర్డులో పేదలు మరియు పేదలకు ఇళ్ళు అందించడంలో నిజాయితీగా పోరాడటం ద్వారా విజయం సాధించబడింది. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు తమకు లభించాల్సిన ప్రయోజనాలు మరియు హక్కుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో బీమా సంఘటన మహా కూటమి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెబ్బల్ వెంకటేష్, ఎస్.ఎం. మారి, బంగారు పేట యల్లేష్ విప్లవ గీతాలు ఆలపించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు.

# మాల కమ్యూనిటీ హాల్‌కి భూమి పూజ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



హసన్ పర్తి గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్ పర్తిలో మాల కులస్తులు కమ్యూనిటీ హాల్ భవనానికి భూమి పూజా చేశారు. 66వ డివిజన్ హసన్ పర్తిలో 12వ వార్డు గణేష్ నగర్ లో హసన్ పర్తి మాల కులస్తుల అధ్యక్షుడు పోతరాజు ప్రభాకర్ మాల కమ్యూనిటీ హాల్ భవనానికి భూమి కొబ్బరి కాయ కొట్టి పూజా చేశారు. ఈ సందర్భంగా పోతరాజు ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రకారం మాలల హక్కుల కోరకు పూర్తి స్థాయిలో పోరాడుతానని, మాల కమ్యూనిటీ భవనం పూర్తి అయ్యేలా అన్నివిధాల సహకరిస్తానని, మాల కులస్తుల భవనానికి సహకరించిన బీసీ, ఎస్సీ కులస్తుల పెద్ద మనుషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల కులస్తులు గరిగె రాజేష్, గరిగె రాజు కుమార్, గరిగె రాజు, సురేందర్, పోతరాజు సత్యనారాయణ, మల్లికార్జున్, వీరస్వామి, ప్రభాకర్, రమేష్, జ్ఞానేశ్వర్, పప్పుల బిక్షపతి, గణపతి, కుమారస్వామి పాల్గొన్నారు.

# పీవీ విజ్ఞాన కేంద్రం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి






**వంగరలో పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనుల గురించి పర్యాటక శాఖ డిఈఈ ధన్ రాజ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెయింటింగ్, ప్లంబింగ్, డోర్స్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రంలో ఆహ్లాదాన్ని పరిచే విధంగా మొక్కలు నాటాలన్నారు. గ్యాలరీలో ఫర్నిచర్, ఫోటోలు, జ్ఞాపికలను ఏర్పాటు చేయాలన్నారు. పీవీ విజ్ఞాన కేంద్రం సమగ్ర వివరాలను తెలిపే విధంగా బ్రోచర్లను సిద్ధం చేయాలన్నారు. పీవీ విజ్ఞాన కేంద్రం తుది దశ నిర్మాణ పనులు రెండు వారాల్లో పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలన్నారు. అదేవిధంగా విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి మహిళా సంఘం సభ్యులకు వారం రోజుల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. ఏర్పాటు చేసే క్యాంటీన్ లో ఏ ఏ ఆహార పదార్థాలు ఉండాలి, నిర్వహణ ఏ విధంగా చేయాలనే అంశాలను మహిళా సంఘం సభ్యులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఏఈ జీవన్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీఓ వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కమిషన్ పేరిట కక్ష సాధింపు చర్యలు





**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

నీళ్లు నిధులు నియామకాల నినాదంతో తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించి... ఆ గమ్యాన్ని ముద్దాడి... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన యోధుడు పోరాట వీరుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా ఏర్పాటు చేసిన కమిషన్ ముందుకి బుధవారం రోజున కేసీఆర్ హైదరాబాద్ లోని బీఆర్కే భవన్ కు హాజరు కాగా.... అక్కడికి దాస్యం వినయ్ భాస్కర్ పశ్చిమ నియోజకవర్గ శ్రేణులతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ తాగునీటి, సాగునీటి తండ్లాటను తీర్చిన అపర భగీరథుడు కేసీఆర్ ని అన్నారు. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయానికి కనీసం ఒక్క పంటకు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని, కేసీఆర్ రెండున్నర ఏళ్లలో తాగునీటి సాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టుల పునరుద్ధరణ, రీ డిజైన్ లతో గోదావరి, కృష్ణ నది జలాలను ఒడిసిపట్టి తెలంగాణ మాగాణాలకు తరలించారని కొనియాడారు. తెలంగాణకు సాగు, తాగు నీరు విషయంలో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం... నీళ్లు ఇచ్చిన కేసీఆర్ పై నిందలు మోపడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలతోనే కేసీఆర్ ని ఇబ్బంది పెట్టాలని, తెలంగాణను మళ్లీ ఎడారిగా చేయాలని చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ దర్శనీకత, కార్య దక్షతతోనే సాగునీటి ప్రాజెక్టులు పూర్తై, తెలంగాణ కోటి ఎకరాల మాగణం సాకారం అయింది, మూడు కోట్ల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి తో దేశంలోనే తెలంగాణ అగ్ర భాగాన నిలిచింది. తెలంగాణలో నీలి విప్లవం, హరిత విప్లవం సృష్టించిన సృష్టికర్త కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ కమిషన్లు కేసీఆర్ ను తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేసినా... ప్రజల హృదయాల్లో ఆయన సాగునీటి తాగునీటి అవసరాల కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.

# విద్యా సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలి





**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**
**విద్యాలయాలలో ఏర్పాట్లపై సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్స్ తో సమీక్ష నిర్వహించిన కలెక్టర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

2025-26 విద్యా సంవత్సరం గురువారం నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గురుకుల డిగ్రీ కళాశాలల్లోని వివిధ కోర్సులు, ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. గురుకుల డిగ్రీ కళాశాలలో అందిస్తున్న కోర్సులలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గురుకుల విద్యాలయాల్లో ప్రభుత్వం నాణ్యమైన విద్యా బోధనతోపాటు కల్పిస్తున్న వసతులు, అత్యున్నత ప్రమాణాలు కలిగిన అధ్యాపకులతో విద్యా బోధన, క్రీడలు, కెరీర్ గైడెన్స్, ప్రాంగణ ఎంపికలతో పాటు జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో అనుసంధానం ఉన్న వివరాలను తెలియజేస్తూ గురుకులాల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. గురుకులాల్లో వసతులను కల్పించేందుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.

**మడికొండ విద్యార్థినికి ఐఐటీ ఎంట్రన్స్‌లో అత్యుత్తమ ర్యాంక్..**

మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని జి. సిందుజ జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ర్యాంకును సాధించినట్లు ప్రిన్సిపల్, జిల్లా సమన్వయ అధికారిణి ఉమామహేశ్వరి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఐఐటీలో ప్రవేశాలకు సంబంధించి 336వ ర్యాంకును సింధుజ సాధించినట్లు తెలిపారు. విద్యార్థిని సాధించిన ప్రతిభను తెలియజేస్తూ రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి ఐఐటి ప్రవేశాలలో 336వ ర్యాంకు సాధించి స్ఫూర్తిగా నిలవడం పట్ల కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు తమ సేవలకు గుర్తింపుగా రివార్డులు అందజేసిన ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

**ఏటూరు నాగారం, జై భీమ్ న్యూస్**

పోలీసు శాఖ అధికారులు తమ వీధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తూ కృషి చేసిన అధికారులకు గుర్తింపుగా ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ చేతుల మీదుగా ఏటూరు నాగారం డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు రివార్డులు అందించారు ఈ సందర్భంగా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ తమ విధుల్లో అత్యుత్తమ సేవలందించిన పోలీసు అధికారులకు గుర్తింపుగా పోలీస్ శాఖ రివార్డులు ప్రదానం చేసింది. అన్నారు. పోలీసు శాఖ, అధికారుల కృషి చేసిన అధికారులకు ప్రోత్సాహకంగా రివార్డులు అందించడం జరుగుతుందని పోలీస్ అధికారులు ఉత్తమ సేవలు అందించి ప్రజలకు రక్షణ కల్పిస్తూ తమ విధి నిర్వహణలో ఉత్తమ అధికారులుగా ముందుకు సాగాలన్నారు. సమాజంలో పోలీసులంటే ప్రజలు గౌరవించే విధంగా అంకితభావంతో విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రజలలో అధికారుల వద్ద ప్రత్యేక గుర్తింపు ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్. వెంకటాపూర్ సిఐ బండారి కుమార్. ఏటూరు నాగారం .మంగపేట. వాజేడు కన్నాయి గూడెం. ఎస్సైలు రాజ్ కుమార్. సూరి. తాజుద్దీన్ .వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.







## రైలు ప్రయాణం చేస్తూ తప్పిపోయిన వ్యక్తిని క్షేమంగా అప్పగించిన జిఆర్పి సిబ్బంది

**అభినందించిన జిఆర్పీ ఇన్స్పెక్టర్ నరేష్**




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఈ నెల 10న రాత్రి 9:30 గంట సమయంలో ట్రైన్ నెంబర్ 17322 వాస్కోడాగమా ఎక్స్ ప్రెస్ లో రూపేష్ కుమార్ అనే వ్యక్తి 35 మందితో కలిసి రాయిపూర్ నుండి గోవా మడ్గాముకు టూర్కు వెళుచుండగా రైలు బండి ఘన్పూర్ రైల్వే స్టేషన్ దాటిన తర్వాత ఆగినది. అదే సమయంలో ఆ గ్రూప్ లోని ఒక ప్రయాణికుడు పేరు కృష్ణ పటేల్ రైలు దిగి మూత్రవిసర్జన చేయుచుండగా రైలు కదిలినది. అతను కదులుచున్న రైలు బండి ఎక్కలేక మార్గ మధ్యలో నిలిచిపోయినాడు. ఇట్టి సమయంను రూపేష్ కుమార్ అనే ప్రయాణికుడు రైలు మదతు ద్వారా తన ఫోన్లో సమాచారం తెలుపగా ఇట్టి సమాచారం పై జి అర్ పి హెడ్ కానిస్టేబుల్ ఉపేందర్, కానిస్టేబుల్ రాఘవేందర్లు ఘన్పూర్ రైల్వే స్టేషన్ పని చేస్తున్న సదానందం అనే పాయింట్మెన్ ద్వారా కృష్ణ పటేల్ అనే వ్యక్తిని గుర్తించి రూపేష్ కుమార్ 9575 3432 52 అనే నెంబర్ కి సమాచారం తెలిపి అతనిని రప్పించి కాజీపేట రైల్వే పోలీస్ స్టేషన్ నందు బుధవారం ఉదయం 8 గంటలకు భద్రంగా తప్పిపోయిన కృష్ణ పటేల్ ని అప్పగించడం జరిగింది. రాత్రి సమయంలో స్పందించి అట్టి వ్యక్తిని గుర్తించిన జిఆర్పి సిబ్బంది ఉపేందర్, రాఘవేందర్ లను కాజీపేట జిఆర్పి ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ అభినందించినారు.

## మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**విద్యా, ఉద్యోగాల్లో వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి**

**13వ తేదీన కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్లో మందకృష్ణ మాదిగ గారికి సన్మాన సభను విజయవంతం చేయండి**

**అసిస్టెంట్ ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్ మాదిగ - మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ కేయూ అధ్యక్షుడు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ అతిథి గృహంలో మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పటు చేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ పోరాట విజయం సాధించిన నేపథ్యంలో అలాగే అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు లభించిన సందర్భంగా ఎమ్మార్పీస్ అధినేత మందకృష్ణ మాదిగ కాకతీయ యూనివర్సిటీ లో 13 వ తేదీన సెనేట్ హాల్లో మధ్యాహ్నం రెండు గంటలకు మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సమక్షంలో సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ప్రో.పొడేటి శ్రీనివాస్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా మంద కృష్ణ మాదిగ మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వల్లే ఎస్సీ వర్గీకరణ నేడు అమలులోకి వచ్చిందని అన్నారు. దేశంలో ఎమ్మార్పీఎస్ తో పాటు మొదలైన ఉద్యమాలు కాలం పెట్టిన పరీక్షల ముందు నిలబడలేక నిర్వీర్యమైపోతే ఎన్నో సవాళ్లు ఎదుర్కొని లక్ష్యాన్ని సాధించిన ఏకైక కుల ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని అన్నారు. దీని విజయం నూటికి నూరు శాతం ఎమ్మార్పీఎస్ ను సమర్థవంతంగా నడిపించిన మంద కృష్ణ మాదిగకే చెందుతుందని అన్నారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను అందుకునే విధంగా మాదిగ ఉద్యోగులు విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని అన్నారు. విద్యా ,ఉద్యోగ రంగాల్లో గణనీయమైన ప్రగతి వైపు నడిచేలా మాదిగ విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ కేయూ ప్రధాన కార్యదర్శి సుజాత మాదిగ, డా.సంకినేని వెంకట్ మాదిగ, డా. పుల్ల శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత బొడ్డు దయాకర్ మాదిగ, డా. కిషోర్ మాదిగ, డా.. ఒంటేరు రవీందర్ మాదిగ, కిరణ్ మాదిగ, బొచ్చు తిరుపతి మాదిగ, మంద భాస్కర్ మాదిగ, డా.వడ్డేపల్లి మధుకర్ మాదిగ, బోట్ల మనోహర్, కల్లేపల్లి ప్రశాంత్, ఎల్తూరి సాయి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పసిడి పతకాలు పట్టిన అమ్మాయిలు

**హైదరాబాద్,జూన్11(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ జేఎన్టీ-యూ కాన్వకేషన్లో ఇద్దరు విద్యార్థినులు బంగారు పతకాలు సాధించారు. సంగారెడ్డికి చెందిన నవ్య కంప్యూటర్ సైన్స్లో, మంచిర్యాలకు చెందిన సుప్రియ సివిల్ ఇంజినీరింగ్లో ప్రతిభ చూపి 8 పసిడి పతకాలను కైవసం చేసుకున్నారు. ఒకరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అసిస్టెంట్ ఇంజినీర్గా.. మరొకరు ప్రముఖ కంపెనీలో సాఫ్ట్వేర్గా ఉద్యోగాలు సాధించారు. ఎంచుకున్న రంగాల్లో ముందుకు సాగుతామని ఈ యువ ఇంజినీర్స్ తెలిపారు.

## జాతీయ రహదారి 163ని ప్రమాద రహితంగా మార్చాల్లన్నదే నా ముఖ్య ఉద్దేశ్యం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**ఘనపూర్, జై భీమ్ న్యూస్**

గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రజలు ప్రమాదాల బారినపడ్డారు. వాటిని సరిచేసేందుకు చర్యలు తీసుకుంటున్న జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. జాతీయ రహదారి 163పై స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 5గ్రామాలలో (నిడిగొండ, చాగల్, ఘనపూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం) మంజూరు అయిన 5 ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నేషనల్ హైవే అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలోపర్యటించి స్థల పరిశీలన చేశారు. అలాగే చిన్నపెండ్యాల గ్రామంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. జాతీయ రహదారి 163 హైదరాబాద్ నుండి భూపాలపట్నం రోడ్డుపైన జనగామ నుండి కరుణాపురం వరకు సరైన రోడ్ సేఫ్టీ చర్యలు తీసుకోకపోవడం వలన అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. జాతీయ రహదారి 163 పైన ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి సేఫ్టీ మేజర్స్ తీసుకోవాలని అధికారులను కోరడం జరిగిందని తెలియజేసారు. అందులో భాగంగా సెంట్రల్ లైటింగ్ గ్రామాల వద్ద ఫుటోవర్ బ్రిడ్జిలు మరియు జనగామ నుండి కరుణాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గట్కరి కి మరియు నేషనల్ హైవే అధికారులను కోరడం జరిగిందన్నారు. తన విజ్ఞప్తు ల పట్ల స్పందించిన అధికారులు నెల వ్యవధిలోనే చిన్న పెండ్యాల వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి పనులు పూర్తి చేశారన్నారు. నిడిగొండ, చాగల్, ఘనపూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను 5కోట్ల 29లక్షలతో మంజూరు చేసి పనులు ప్రారంభించబోతున్నామని పేర్కొన్నారు. ఆ పనులను ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరియు నేషనల్ హైవే అధికారులతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. చాగల్ నుండి కరుణాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. సర్వీస్ రోడ్డు నిర్మాణానికి 71కోట్ల 60లక్షలతో మంజూరు వచ్చిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాని తెలిపారు. రెండవ దశలో చాగల్ నుండి జనగామ వరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించి అతి త్వరలో మంజూరు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. జాతీయ రహదారి 163 పైన ప్రమాదాలను అరికట్టాలని ప్రజలకు మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ భాను ప్రసాద్, టెక్నికల్ ఆఫీసర్ లింగయ్య, శ్రీధర్ రెడ్డి, D.ఈ సతీష్ కుమార్ ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సీడ్స్ ఫర్టిలైజర్ షాపులని అకస్మికంగా తనిఖీ చేసిన సిఐ సర్వయ్య



**మహబూబాబాద్. జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ జిల్లా ఈదుల పూస పల్లి గ్రామంలోని సాయి లక్ష్మి పెస్టిసైడ్స్ మరియు సీడ్స్ షాపుని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా షాప్కి సంబంధించిన లైసెన్స్ బుక్స్ తనిఖీ చేయడం జరిగింది నకిలీ విత్తనాలు అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సర్వయ్య హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో తిరుపతిరెడ్డి రూరల్ ఎస్సై దీపిక తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి ప్రారంభించారు. ఆట పాటల బడి అంగన్వాడి నినాదంతో నిర్వహించిన ర్యాలీకి మంత్రి స్వయంగా నేతృత్వం వహించారు వేసవి సెలవుల అనంతరం అంగన్వాడి కేంద్రాలను తిరిగి ప్రారంభిస్తూ బడి గంట మోగించారు. చిన్నారులకు స్వయంగా అక్షరాభ్యాసం చేయించి ఆప్యాయంగా వారితో మాట్లాడారు ప్రారంభ దినం సందర్భంగా చిన్నారులకు లంచ్లో ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ వడ్డించగా మంత్రి సీతక్క చిన్నారులతో కలిసి భోజనం చేశారు. చిన్నారులతో సమయం వెచ్చించిన మంత్రి వారి అవసరాలు అభిరుచులు తెలుసుకున్నారు అంగన్వాడి కేంద్రాలు చిన్నారి భవిష్యత్తుకు పునాదిగా నిలవాలన్న ఉద్దేశంతో మెరుగైన సేవలు అందించాలంటూ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్రతో పాటు గ్రామ నాయకులు కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# భోగేశ్వర స్వామి తప్పు ఎవరిది? - శిక్ష ఎవరికి?

**దేవాదాయ శాఖా మంత్రి గారి ఇలాకాలో ఇదీ పరిస్థితి**
**ఈ.వో మరియు అర్చకుల అవకతవకలపై ఆరోపణలు - ఫిర్యాదులు. కానీ చిన్న ఉద్యోగులైన బి.సి ,దళిత ఉద్యోగులపై వేటు.**
**ఇక్కడ ఓ మహిళా భక్తురాలిదే హల్ చల్ ఈమె వెనుక ఉండి చక్రం తిప్పుతున్న ప్రముఖ పూజనీయులు రుద్రేశ్వరుడా? రామలింగేశ్వరుడా?**

**వరంగల్ జై భీమ్ న్యూస్:-**

అసలు విషయానికి వస్తే వరంగల్ నగరంలోని మట్టేవాడ ప్రాంతంలో గల ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన మహిమాన్వితమైన అతి పురాతన దేవాలయం శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం. ఇప్పటికే కొన్ని సంవత్సరాల నుండి కోట్ల రూపాయల విలువగల దేవాలయ భూమి అన్యాక్రాంతం అనే ఫిర్యాదులతో, స్థానిక భక్తుల సమక్షంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గారిచే విచారణ జరిగింది కానీ ఎందువల్లనో నేటికీ ఏ నిర్ణయం రాకుండా ఫైలు అటకెక్కింది. లక్షల రూపాయల ముడుపులు ముట్టాయని ఆరోపణలు వెళ్ళువెత్తుతున్నాయి. ఇటీవల ఓ మహిళా భక్తురాలు కొంతమంది భక్తుల నుండి వేళల్లో డబ్బులు వసూలు చేసి ప్రతి సోమవారం దేవాదాయ శాఖ అనుమతి లేకుండానే ప్రసాద వితరణ తంతు మొదలుపెట్టినది ఇంతే కాకుండా ఇక్కడి సిబ్బంది ఈమె చెప్పినట్లు వినటం లేదని, ఈమెకు సహర్యల్ చేయటం లేదని ఉద్దేశంతో అదేవిధంగా పవిత్రమైన నైవేద్యం గదిలోకి వెళుతున్న ఈమెను ఈవో గారు సిబ్బంది స్థానిక భక్తులు ఆక్షేపణ చెపుతున్నారని అక్కసుతో ఈవో మరియు సిబ్బందిపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదు చేసి చిన్న బిసి దళిత ఉద్యోగులను ఆకస్మిక డిప్యూటేషన్ చేయించిందని విశ్వసనీయ సమాచారం అంతేకాకుండా ఈమె వెనుక ఓ ఇద్దరూ ప్రముఖ పూజనీయులు రుద్రేశ్వరరావు రామలింగేశ్వర రావు గార్లు చక్రం తిప్పి దేవాదాయ శాఖ ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చి అవకతవకలకు పాల్పడుతున్న అర్చకునికి మాత్రం మినహాయింపు ఇచ్చి ఇతర సిబ్బందిని ఆకస్మికంగా డిప్యూటేషన్ పై ఆగమేఘాల మీద దూర ప్రాంతానికి పంపించారు కొసమెరుపు ఏమనగా నాలుగవ తరగతి నైట్ వాచ్ మెన్ ను పక్క జిల్లాకు పంపించడం శోచనీయం.

**ఫిర్యాదులు ఎవరిపై అంటే ఈ.వో గారిపై అర్చకుని యొక్క అవకతవకలపై ఫిర్యాదులు, ఆరోపణలు.బలి పశువులు మాత్రం చిన్న ఉద్యోగులు..**

పూజారిపై ఆలయ భూమి అన్యాక్రాంతం ఫిర్యాదుతో పాటు, వేలాది రూపాయల ప్రభుత్వ వేతనం పొందుతూ సమయపాలన పాటించకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం, ఇతనికి బదులుగా తన సమీప బంధువును అనధికారికంగా నియమించుకోవడం, ప్లేట్ కలెక్షన్ ను హుండీలో వేయకపోవడం, ప్రతి పూజకు దేవాదాయ రుసుము కాక ఇతని రుసుము సపరేట్ గా వసూలు చేయడం ,నోటి దురుసు తదితర ఫిర్యాదులు ఉన్నాయి. కానీ ఏ అధికారి పట్టించుకోవడం లేదు. ఎవరైనా భక్తులు ఫిర్యాదు చేస్తే అవి బుట్ట దాఖలు .ఎవరైనా భక్తులు ప్రశ్నించినా , ఆరోపించినా, వీరికి మంత్రాలు, ఆశీర్వాదాలు బదులు దుర్భాషలు ,అమర్యాదలే లభిస్తాయి. ఈ.వోగారు ,అర్చకులపై ఆరోపణలు, ఫిర్యాదులు ఉన్నప్పటికీ ఉన్నతులు కాబట్టి వీరు చాలా సేఫ్. కానీ ఎటువంటి పొరపాట్లు చేయని చిన్న బిసి దళిత ఉద్యోగులు కాబట్టి వీరికి డిప్యూటేషన్ పేరుతో శిక్ష. త్వరలో ఈ దేవాలయ అసలు ఆస్తులు ఎన్ని కోట్లు? ప్రస్తుతం ఉన్న విలువ ఎంత? అన్యాక్రాంతం అయినవి ఎన్ని? అనే వివరాలు, ఈ అన్ని రకాల తతంగాలను నడిపిస్తూ దేవాదాయశాఖ అధికారులపై ఒత్తిడి తెస్తూ చక్రం తిప్పుతున్న వరంగల్, హనుమకొండ నడిబొడ్డున ఉన్న పూజనీయుల భాగోతంపై వాస్తవ కథనాలను అందరూ తెలుసుకుంటారు. దేవాలయ ప్రతిష్ట కోసం అన్నీ భరిస్తున్నామంటున్న స్థానిక భక్తులు.

# అంబాలలో అమ్మ మాట అంగన్వాడీ బాట



**హన్మకొండ జిల్లా(కమలాపూర్) జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో బుధవారం రోజున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ రజిత మాట్లాడుతూ గ్రామంలో మూడు నుండి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలను అంగన్వాడి పాఠశాలల్లో చేర్పించలని పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడి టీచర్లు అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా ఆ వయసు పిల్లలను అంగన్వాడిలో చేర్పించడం వలన పిల్లల్లో మొదలయ్యే ఎదుగుదల గురించి అంగన్వాడీ టీచర్లు క్షుణ్ణంగా తల్లిదండ్రులకు వివరించారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్పించడం వలన పిల్లల్లో మానసిక ఉల్లాసం మరింతగా పెరుగుతుందని వారు తెలియజేశారు. పిల్లల పెరుగుతున్న వయసును గుర్తుంచుకొని వారికి ప్రాథమిక పాఠశాల పై అవగాహన కలిగే విధంగా అంగన్వాడి పాఠశాలలో మాత్రమే నేర్పడం జరుగుతుందని అన్నారు. పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ అమ్మ మాట అంగన్వాడి బడిబాట అంటూ వారు గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు. ఇంతచక్కటి కార్యక్రమాన్ని పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

**వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం**
**త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు**
**వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు**
**ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత**
**50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్**
**ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ**
**కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్**

**హైదరాబాద్,జూన్11(జై భీమ్ న్యూస్):**

క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి



హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

# జస్టిస్ పీసీ ఘోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్ కు బుధవారం చేరుకోగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జస్టిస్ పిసి ఘోష్ ను కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**నేల సారం కోసం పంటల మార్పిడి అలవర్చుకోవాలి**
**వ్యవసాయంతో పాటు పశుపోషకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి**
**జూపూడి ఏరువాకలో కలెక్టర్ లక్ష్మీశ సూచనలు**

**విజయవాడ,జూన్11(జై భీమ్ న్యూస్):**

వ్యవసాయ ప్రధానమైన ఎన్ టి ఆర్ జిల్లాలో ఏరువాక పౌర్ణమి పండుగను బుధవారం జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్ధ్యాన్ని పదిల పరచుకుంటూ, భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ మరియు పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ , ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందటంతో పాటు- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని సూచించారు. అదే విధంగా వైవిధ్యమైన పంటలతో పాటు-, కూరగాయలు మరియు పండ్లకు ప్రాముఖ్యత ఇచ్చిన-ల్గ÷టెతే వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుంది అని తెలియజేశారు. వ్యవసాయంతో పాటు పశు పోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ప్రధాన పంట వేసుకొనే ముందు నేలలో నవ ధాన్యాలు లేదా వైవిధ్యమైన అంతకన్నా ఎక్కువ రకాలు చల్లుకొంటే నేల ఆరోగ్యంతో పాటు- రైతుకు కొంత లాభసాటిగా ఉంటు-ందని సూచించారు. వ్యవసాయకూలీల కొరతను ఎదుర్కొంటు-న్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో డ్రోన్ల యొక్క అవసరాన్ని మరియు ఉపయోగాలను సవివరంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మైసమ్మతల్లి ఆగ్రోఫామ్ , జక్కంపూడి మరియు అమరావతి కిసాన్ డ్రోన్ గ్రూపు, రాయనపాడు సభ్యులకు కలెక్టరు గారి చేతుల మీదుగా 80??? రాయితీపై డ్రోన్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి. యమ్. ఎఫ్ విజయకుమారి, జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజనుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు. శ్రీ రామినేని రాజా, మండల పార్టీ ప్రెసిడెంట్ ,కాకి దేవమాత, జూపూడి గ్రామ సర్పంచ్ మరియు తదితర ప్రజాపతినిధులు పాల్గొన్నారు. పి. యమ్. సుబానీ, డిస్ట్రిక్ట్ మైక్రో ఇరిగేషన్ ఆఫీసరు, ఎమ్. శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మైలవరం, బొడ్డపాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, విజయవాడ, డి. శైలజ, మండల వ్యవసాయ అధికారి , ఇబ్రహీంపట్నం మరియు ఇతర వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



# విచారణ అనంతరం నేరుగా ఆస్పత్రికి

**యశోదాలో పల్లాకు కెసిఆర్ పరామర్శ**

హైదరాబాద్,జూన్11(జై భీమ్ న్యూస్): ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు. కాలు జారి కిందపడటంతో గాయపడి సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో పల్లా చికిత్స పొందుతున్నారు. భారాస నేతలతో కలిసి యశోద ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్‌తో పాటు- మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పలువురు భారాస నేతలు పల్లాను పరామర్శించిన వారిలో ఉన్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత కేసీఆర్ నేరుగా యశోదా ఆస్పత్రికి బయలుదేరి వెళ్లారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేసీఆర్ పరామర్శించారు. కేసీఆర్ కాళేశ్వరం విచారణ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి సిద్ధిపేటలోని ఫాంహౌస్‌కు వెళ్లారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE




## కుబేర నుంచి డుండుం పాట విడుదల

నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న కాంబినేషన్‌లో టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన పాటలు, గ్లిమ్స్ టీ-జర్ మూవీపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఈనేపథ్యంలో ఈ చిత్రం నుంచి పీపీ డుండుండుం అంటూ కథానాయిక రష్మికపై చిత్రీకరించిన వీడియో సాంగ్‌ను మేకర్స్ బుధవారం ఉదయం విడుదల చేశారు. చైతన్య పింగళి సాహిత్యం అందించిన ఈ పాటను మంగ్లీ సోదరి ఇంద్రావతి చౌహాన్ ఆలపించగా రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చాడు. ఈ పాట వింటుంటే మరో హిట్ అవడమే గాక సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటుందని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి హఠాన్మరణం

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి గుండెపోటుతో కన్నుమూశారు. ఇంట్లో అస్వస్థతకు గురికావడంతో వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతడు గుండెపోటు-తో చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. యజ్ఞం సినిమాకు దర్శకత్వం వహించి సినీ రంగంలోకి ప్రవేశించాడు. బాలకృష్ణ నటించిన వీరభద్ర సినిమాకు దర్శకుడిగా పని చేశారు. సౌఖ్యం, ఆటాడిస్తా, ఎం పిల్లో ఎం పిల్లడో, 'పిల్లా నువ్వు లేని జీవితం', 'తిరగబడరా స్వామి' అనే సినిమాలకు దర్శకత్వం వహించారు.



## మత్తెక్కించేస్తున్న శాలిని పాండే

శాలిని పాండే తరవాత పెద్దగా సినిమాల్లో కనిపించలేదు. బాలీవుడ్‌లో మాత్రం అవకాశాలు దక్కించుకుంటోంది. ఈ మధ్య ఈ అమ్మడు తన ఎక్స్‌పోజింగ్‌తో కుర్రకారును మత్తెక్కిస్తోంది. తాజాగా శాలిని ఫోటోలు హాట్‌హాట్‌గా మారాయి.



# లేడీ డాన్‌గా అనుష్క

కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్వకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్కడానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు-సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటు-ంది. పాత్ర రగ్గడ్‌గా..రఫ్‌గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. అందుకోసం అనుష్క అదనంగా కష్టపడాల్సి ఉంటు-ంది. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.

# బన్నీ కథతో.. ఎన్టీఆర్ సినిమా



### రూట్ మార్చిన దర్శకుడు త్రివిక్రమ్

ప్రస్తుతం గత కొన్నిరోజులుగా త్రివిక్రమ్ తరువాతి ప్రాజెక్ట్ గురించే చర్చ నడుస్తోంది. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్,. త్రివిక్రమ్‌తో ఒక సినిమా చేయాల్సి ఉంది. డైనమిక్ డ్యూ అనే పేరుతో బన్నీ - త్రివిక్రమ్ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు కూడా. ఇక పుష్ప 2 తరువాత.. బన్నీ, అట్లీ సినిమాను ఓకే చేయడంతో పాటు పట్టాలు కూడా ఎక్కించేశాడు. అట్లీ-సినిమా అవ్వడానికి దాదాపు ఏడాది పడుతుంది. ఈలోపు గురూజీ.. ఎప్పటినుంచో వెంకటేష్ తో ఒక సినిమా చేయాలనుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ సినిమాను పట్టాలెక్కించి పనిలో ఉన్నాడు. ఇక ఇది కాకుండా రామ్ చరణ్ తో కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే చరణ్ కు కథ వినిపించడం, ఆయన ఓకే చెప్పడం కూడా జరిగిందట. అయితే చరణ్ తో సినిమా అనేసరికి.. అది బన్నీకి వినిపించిన కథనే అని టాక్ నడిచింది. అందుతున్న సమాచారం ప్రకారం.. చరణ్ కు గురూజీ చెప్పిన కథ బన్నీది కాదట. అది పూర్తిగా వేరని తెలుస్తోంది. ఇక బన్నీకి చెప్పిన కథను త్రివిక్రమ్.. ఎన్టీఆర్ కు చెప్పడానికి రెడీ అయ్యినట్లు- తెలుస్తోంది. అట్లీ-సినిమా తరువాత అయినా త్రివిక్రమ్ సినిమాకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా అనే నమ్మకం లేదు. దీంతో బన్నీతో సినిమాను క్యాన్సిల్ చేసుకొని ఆ కథను ఎన్టీఆర్ తో చేయాలని చూస్తున్నాడని టాక్. మైథలాజికల్ జోనర్ కాబట్టి.. ఎన్టీఆర్ బాగా సెట్ అవుతాడని, ఈ కథకు ఎన్టీఆర్ కూడా ఓకే చెప్పేలా ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబోలో అరవింద సమేత లాంటి హిట్ పడింది. ఇప్పుడు ఈ కాంబో రిపీట్ అవుతుంది. ఈ ఏడాదిలోనే గురూజీ.. వెంకటేష్ మూవీని పట్టాలెక్కిస్తాడు. అది వచ్చే ఏడాదికి రిలీజ్ అవుతుంది. దీని తరువాత చరణ్ మూవీ. ఒకవేళ చరణ్ కనుక బిజీగా ఉంటే.. ఎన్టీఆర్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడట త్రివిక్రమ్. ఇంకోపక్క ఎన్టీఆర్ .. వార్ 2 ను ముగించి ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా కూడా వచ్చే ఏడాదిలోపు పూర్తి అవుతుంది. ఎన్టీఆర్ కనుక గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా పట్టాలెక్కేస్తోంది. మరి ఎన్టీఆర్- త్రివిక్రమ్ కాంబో రిపీట్ అవుతుందో లేదో చూడాలి.